### ఎస్టీయు టిఎస్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులుగా బి.వెంకటేశ్వర్లు ఎన్నిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎస్టీయు టిఎస్ అధ్యక్షులుగా బి.వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఆయనతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఊరెళ్లి విఠల్, జిల్లా ఆర్థిక కార్యదర్శిగా కృష్ణారెడ్డిలు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు పాండురంగారెడ్డి, మాతంగి శంకర్‌లు ప్రకటించారు. ఆదివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎస్టీయు టిఎస్ జిల్లా కార్యవర్గం ఎన్నిక జరిగింది. జిల్లా కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన బి.వెంకటేశ్వర్లుతో పాటు కార్యవర్గం వారు ప్రమాణస్వీకారం చేశారు. 2025-2027సంవత్సరానికి జిల్లా కమిటీ కార్యవర్గంను ఎన్నుకోవటం జరిగిందన్నారు. ఈ సందర్భంగ పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందగౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం ఎస్టీయు టిఎస్ చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు హక్కుల సాధనకు కృషి జరుగుతుందన్నారు. అదే విధంగ వారితో పాటు దీనిలో రాష్ట్ర కౌన్సిలర్స్‌గా జి.సదానందంగౌడ్, ప్రేమ్‌కుమార్, రాధ, జయలక్ష్మి, ఈ.కృష్ణారెడ్డి, శిరీష, డి.విశ్వశాంతి, నీరజలు ఎన్నికైనట్లు వారు పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా జి.అశోక్‌కుమార్, సిహెచ్ ధనంజయ్, మజీద్‌అలీ, కార్యదర్శులుగా చిన్న బాబు, రఘు, మల్లేశ్, కుమార్ లు పలువురు ఎన్నికైనట్లు తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

మేడ్చల్, సెప్టెంబర్ 14. ప్రభాతవార్త : మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో భాగంగా ఆదివారం మేడ్చల్ పట్టణంలో ముస్లింలు మిలాద్ ఉన్ నబీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ మేడ్చల్‌లోని పెద్ద మసీదు నుంచి ప్రారంభించి పట్టణంలోని ప్రధాన వీదుల మీదుగా నిర్వహించి వీకర్ సెక్షన్ కాలనీ వద్ద ముగించారు. ఈ సందర్భంగా మేడ్చల్ పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు. ముస్లిం సోదరులు సయ్యద్ ఇనాయత్ అలీ, ఎండి రఫీక్, ఎండి ఆరిఫ్, మునీర్ మోలిసాబ్, సయ్యద్ లాయకలి, మహబూబ్ అలీ,ఎండిఆబెడ్ లు పాల్గొన్నారు.



## తెలంగాణ గడ్డమీద ముద్దుబిడ్డ బూర్గుల

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



బూర్గుల వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతలు, జేపీసీ నేతల నివాళులు

షాద్‌నగర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : స్వాతంత్ర ఉద్యమకారుడుగా, కవిగా, తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణారావు పాత్ర ప్రశంసనీయమైనదని, బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన జీవితాన్ని ఆదర్శవంతంగా మలుచుకున్నారని వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. బూర్గుల వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో మారుమూల గ్రామమైన గురుకులలో జన్మించి కవిగా, సమరయోధుడిగా, నాయకుడిగా, న్యాయవాదిగా భిన్న పాత్రలు పోషించిన బూర్గుల దేశానికే వన్నె తీసుకువచ్చారని ప్రశంసించారు. 14 భాషలలో అనర్గళంగా మాట్లాడగల సామర్థం ఆయన సొంతమని అన్నారు. రక్షి త కౌలుదారు చట్టం ద్వారా నిరుపేదలకు భూములు ఇచ్చి ఆదుకున్న మహనీయుడు అన్నారు. తెలుగు రాష్ట్రాలను ఒకటి చేయడం కోసం తన ముఖ్యమంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన గొప్ప మనసు ఆయనదని అభినందించారు. షాద్ నగర్ నియోజకవర్గం నుంచి తొలి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి అయిన బుర్గుల పనిచేసిన నియోజకవర్గంలో తాను ఈరోజు ఎమ్మెల్యేగా ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆయన చేసిన భూసంస్కరణలు దేశానికే ఆదర్శవంతంగా మారాయని అన్నారు. పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు అగ్గునూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, రాజు, బాలరాజు గౌడ్, మురళీమోహన్ (అప్పి), మాధవులు యాదవ్, ఆంజనేయులు, శేఖర్, పెంటయ్య, అంజి యాదవ్, గోపాల్ నాయక్, శీను నాయక్, అర్జున్, లక్ష్మణ్, తుపాకుల శేఖర్, మాణిక్యం, సీతారాములు, సుదర్శన్, భాస్కర్ గౌడ్, రమేష్, టీజేఏసీ నేతలు జనార్దన్, టీజీ శ్రీనివాస్, వీరేశం, కరుణాకర్, అశోక్ పాల్గొన్నారు.

## ఋణమాఫీ కోసం వర్షంలో రైతుల నిరాహారదీక్ష

### నేడు ఎమ్మెల్యే మల్లారెడ్డి దీక్షకు రాక




రైతులకు పళ్లరసం అందజేసి దీక్ష విరమింపజేస్తున్న సొసైటీ డైరక్టర్లు ధర్మారెడ్డి, లక్ష్మారెడ్డి

ఘట్‌కేసర్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త: రైతు ఋణమాఫీ కోసం రైతులు చేపట్టిన రిలేనిరాహారదీక్ష ఆదివారంతో 5వ రోజుకు చేరుకుంది. ఘట్‌కేసర్ తహశీల్దార్ కార్యాలయం ముందు రైతు ఋణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో రైతుల ఋణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రిలేనిరాహారదీక్ష చేపట్టారు. వర్షంలో తడిస్తూ రైతులు దీక్షలో కూర్చొగా పలువురు నాయకులు వచ్చి సంఘీభావం తెలియజేశారు. ఆదివారం దీక్షలో పడమటి శ్రీనివాస్‌రెడ్డి, గుండ్ల పండరి, బొక్క చెన్నారెడ్డి, బొక్క సాయినాథ్‌రెడ్డి, బొక్క జంగారెడ్డి, బొక్క సత్తిరెడ్డిలు కూర్చున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దీక్ష చేసిన రైతులకు ఆర్ఆర్ఎస్ఎస్ కన్వీనర్ కంట్లం గౌరీశంకర్, సహకార సంఘం డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డిలు పళ్లరసం అందజేసి దీక్ష విరమింపజేశారు. రైతులకు ఋణమాఫీ అమలు చేసే వరకు నిరాహారదీక్ష కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. సోమవారం నిరాహారదీక్ష శిబిరం వద్దకు మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి విచ్చేసి రైతులకు సంఘీభావం తెలియజేస్తారని తెలిపారు.

## మాడ్గుల గ్రామంలో 54 మృతుల ఓట్లు


1642 ఓటరు పేరు : ఆదిమల్ల నర్సింహ్మ, తండ్రి పేరు : మైసయ్య, వయస్సు : 45, లింగం: పు, ఇంటి నం. : 5-41/2, ఓటరు సంఖ్య : XTM1736271
ఓటరు పేరు : తెలు బిక్కయ్య, తండ్రి పేరు : మైసయ్య, వయస్సు : 39, లింగం: పు, ఇంటి నం. : 4-37, ఓటరు సంఖ్య : XTM0159053
1644 ఓటరు పేరు : రాములమ్మ పేర్ల, భర్త పేరు : నర్సింహా, వయస్సు : 55, లింగం: స్త్రీ, ఇంటి నం. : 2-80, ఓటరు సంఖ్య : XTM1164524
1645 ఓటరు పేరు : కర్నాటి వెంకటయ్య, తండ్రి పేరు : తిరుపతయ్య, వయస్సు : 70, లింగం: పు, ఇంటి నం. : 5-1
1646 ఓటరు పేరు : కర్నాటి చిన్న జంగయ్య, తండ్రి పేరు : వెంకులయ్య, వయస్సు : 33, లింగం: పు, ఇంటి నం. : 5-02
1647 ఓటరు పేరు : సీత చిన్న లక్ష్మయ్య, తండ్రి పేరు : లక్ష్మయ్య, వయస్సు : 57, లింగం: పు, ఇంటి నం. : 4-5, ఓటరు సంఖ్య : XTM1735190

మాడ్గుల, సెపెంబర్14, ప్రభాతవార్త: ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఓటరు తుది జాబితా తప్పులతడకగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. జాబితాలో డబుల్ ఎంట్రీలు ఉన్నాయి. అలాగే మృతి చెందిన వారి పేర్లను పూర్తిస్థాయిలో తొలగించలేదు. ఉన్నతాధికారులు ఎంత చెప్పినా కిందిస్థాయి అధికారులు మాత్రం పూర్తిస్థాయిలో ఓటరు జాబితాపై దృష్టి కేంద్రీకరించడం లేదనే విమర్శలు ఉన్నాయి. కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండలంలోని మండలంలోని పలు పోలింగ్ స్టేషన్ 54 మంది ఓటర్ల మృతి చెందిన ఓటర్ల లిస్టు నుండి తొలగించలేదు. 262 పోలింగ్ స్టేషన్‌లో 1 మృతి చెందగా, 263 పోలింగ్ స్టేషన్‌లో 15మంది మృతి చెందారు. 264పోలింగ్ స్టేషన్ 12 మృతి చెందారు. 265పోలింగ్ స్టేషన్‌లో 24 మంది మృతి చెందారు. 266 స్టేషన్‌లో 2 మృతి చెందారు. అయితే ఒక్క గ్రామంలోనే 54మంది మృతి చెందినప్పటికీ వారిపేర్లు జాబితాలో కొనసాగుతున్నాయి. అలాగే గ్రామంలో లేని వారి పేర్లు దర్శనమిస్తోన్నాయి. ఇప్పటికైనా స్పందించి తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ధ్యానంతో మానసిక ప్రశాంతత

శామీర్‌పేట, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ధాన్యం అనేది ఒక ప్రాంతానికి, ఒక మతానికి చెందినది కాదని మనస్సుకు సంబంధించిందని, ప్రజలు నిత్యం కొంత సమయం పాటు ధాన్యం చేయటం అలవాటు చేసుకోవాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున సూచించారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరంలో ఒక రోజు ధ్యానోత్సవ కార్యక్రమం జరిగింది. అయితే శామీర్‌పేట మండలంలోని తూంకుంట పరిధిలోని హార్ట్‌ఫుల్‌నెస్ శ్రీరామచంద్రమిషన్ కోఆర్డినేటర్ అర్చన, ఆశ్రమ మేనేజర్ సత్యేంద్రప్రకాశ్‌ల ఆధ్వర్యంలో ఒక రోజు ధ్యాన కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగ ఎంపి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున పాల్గొని అందరితోకలిసి ధ్యానంచేశారు. కోఆర్డినేటర్ అర్చన, మేనేజర్ సత్యేంద్రప్రకాశ్‌లు మాట్లాడుతూ ఈ ధ్యానం పొందటానికి తూంకుంటలోని శ్రీరామచంద్రమిషన్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల బిజెపి అధ్యక్షులు తప్పెట్ల నరేందర్‌గౌడ్, లక్ష్మాపూర్ మాజీ సర్పంచు సింగం అంజనేయులు, జగ్గంగూడ మాజీ ఉపసర్పంచు నరేందర్‌రెడ్డి, బిజెపి నాయకులు ఎన్.దయాకర్, మరి కొందరు నాయకులు, స్పీకర్లు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శామీర్‌పేట పెద్ద చెరువుకు జలకళ

శామీర్‌పేట, సెప్టెంబరు 14, ప్రభాతవార్త

శామీర్‌పేట పెద్ద చెరువు నిండటంతో జలకళ ఏర్పడి ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఈ పెద్ద చెరువు నిండటం ఆదివారం మూడవ రోజు కొంత మేర మరింత అలుగులు పెరిగి నీరు పరవళ్లతొక్కుతూ అందరిని ఆకట్టుకుంటున్నాయి. ఈ పెద్ద చెరువు నిండుకుండలా మారి అందరిని ఆకట్టుకుంటుంది. రాజీవ రహదారికి పక్కనే ఉండటంతో శామీర్‌పేట పెద్ద చెరువుకువిహారయాత్రీకులు, భక్తులరాక పెరిగింది. కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకోవటానికి చెరువును చూడటానికి భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున చేరుకుంటున్నారు. ఈ చెరువు మొత్తం 33అడుగుల పరిమాణంతో నీటిమట్టం ఉండటంతో జలకళ కనిపిస్తుంది.

చెరువు నిండటంతో రైతులు, ఈ ప్రాంత ప్రజలు సంతోషంగాఉన్నారు.

శుక్రవారంరోజున శామీర్‌పేట గ్రామ ప్రజలు ఈ పెద్ద చెరువు నిండటంతో గంగపూజలు చేసిసంబరాలు జరుపుకున్నారు. ఇక శామీర్‌పేట ఉమ్మడి మండలాలు (శామీర్‌పేట, మూడు చింతలపల్లి మండలాలు) తూంకుంట మున్సిపాల్టీ, అలియా బాద్, మూడ ుచింతలపల్లి మున్సిపాల్టీల ప్రజలు, రైతులు కూడ ఈ పెద్ద చెరువు నిండటంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కురుస్తున్న భారీ వర్షాలతో ఈ చెరువు నిండి అందరికి ఊరట కల్గించింది. గత ఏడాది చెరువు నిండే దశకు చేరి నిండకుండానే ఆగిపోయింది. ఈ సారి కురిసిన భారీ వర్షాలతో పెద్ద ఎత్తున నీరు చేరటంతో ఎట్టకేలకు చెరువు నిండి అన్ని వర్గాల వారినిసంతోష పరిచిందని చెప్పవచ్చు. హైదరాబాద్- కరీంనగ్‌రాజీవ్ రహదారి శామీర్‌పేట వద్ద పెద్ద చెరువు పక్క నుంచే ఉండటంతో పలు జిల్లాల ప్రజలు కూడ ఈ చెరువువద్దఆగిచూసి వెళ్లనున్నారు. శ్రీకట్టమైసమ్మ అమ్మవారిని కూడ భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి దర్శించుకుంటున్నారు. ఇక సెలవు దినాల్లో, శని, ఆదివారం రోజుల్లో శామీర్‌పేట పెద్ద చెరువుకు విహారయాత్రీకుల సంఖ్య ప్రతి వారం మరింత పెరగనుంది. కురుస్తున్న వర్షాలతో శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల చెరువు, కుంటలు కూడ కొన్ని నిండటం, మరికొన్నినిండుకుండలమారి జలకళగ కనిపిస్తున్నాయి.

ఈసారి వర్షాకాలం ఆలస్యంగ ఆరంభమైనప్పటికీ పుష్కలంగ అతి భారీ వర్షాలు కురవటంతో చెరువులు నిండి రైతాంగంతో పాటు అన్ని వర్గాల వారిని సంతోషపరుస్తున్నాయి. ఇక గ్రామాల్లోనీటి ఎద్దడి అంటూ లేకుండ ఉండటానికి మాత్రం ఈభారీవర్షాలు దోహప పడినట్లు చెప్పవచ్చు. కురుస్తున్న వర్షాలతో ప్రజలు కూడ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని, చెరువు ప్రాంగణంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రత్యేకంగా శామీర్‌పేట పెద్ద చెరువు వద్దకు పెద్ద ఎత్తున భక్తులు, విహారయాత్రీకులు వస్తున్నందున చెరువు ప్రాంగణంలో నీటిలోకి వెళ్లకుండ అప్రమత్తంగ ఉండాలని, పోలీసు బందోబస్తు నిఘా పర్యవేక్షణకూడ ఉంటే బాగుంటుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. నగరానికి చేరువలో శామీర్‌పేట పెద్ద చెరువు ఉన్నందున పెద్దసంఖ్యలో ప్రజలు చెరువుకుచేరుకునే అవకాశం ఉంటుందని అప్రమత్తతఅవసరంఅని పలువురు భావిస్తున్నారు.



శామీర్‌పేట పెద్ద చెరువు నిండి అలుగులు పరవళ్లు తొక్కుతూ ఆహ్లాదకర వాతావరణం కనిపిస్తున్న దృశ్యంనీటి దృశ్యం

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జీ థశరథ రామయ్య పిలుపు

చేవెళ్ల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: ప్రజలు జాతీయ లోక్ అదాలాత్‌లను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్లసీనియర్‌సివిల్ జడ్జీ థశరథ రామయ్య సూచించారు. శనివారం చేవెళ్ల కోర్టులో జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. జాతీయ లోక్‌అదాలత్‌లో 1014 కెసులను రాజీ కుదిర్చి, 24 లక్షల 18 వేయిల 300 వందల రూపాయలను జరిమాన విధించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జీ థశరథ రామయ్య మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లతో కెసుల రాజీ చేసుకునే అవకాశం కల్పిస్తుందన్నారు. లోక్ అదాలత్‌ల ద్వారా కక్షిదారుల సద్వర న్యాయం పొందవచ్చన్నారు. లోక్ అదాలత్ సేవలు ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. రాజీ పద్దతిలో క్రిమినల్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు జాతీల లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని డబ్బునఉఆదా చేసుకోవాలని సూచించారు. రాజీ కుదిరితే, చెల్లించిన కోర్టు రుసుము, కోర్జు ఫీజు తిరిగిచెల్లించేఅవకాశంకూడఉంటుందన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరి, చేక్ బౌన్స్ కేసులు, రోడ్డుప్రమాదాలు ఇతర కేసులపై సంబందించిన కేసులను ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కార మయ్యే కేసులన్నింటిని పరిష్కరస్తామన్నారు. రాజీ మార్గం రాజమార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తీరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల జూనియర్ సివిల్ జడ్జీ యు.ఉపాధ్యాయ్య విజయ్‌కుమార్, రిటైర్డ్ సినియర్ సివిల్ జడ్జీ సాంబశివ, కోర్టు సినియర్ సూపరిండెంట్స్ కె.యాదయ్య, బి.క్రిష్ణవేణి, ఇందిరా, బాస్ అసోసియోషన్ అద్యక్షుడు బి. శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి మహేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు క్రిష్ణా, సినియర్ న్యాయవాదులు పాండు రంగారెడ్డి, చంద్రశేఖర్, లీగల్‌హెడ్‌కౌన్సిల్ న్యాయ వాదులు బి.మల్లేష్‌గౌడ్, కె.కుమార్, శివరాజ్, అభివాష్‌రెడ్డి, తలారి ప్రకాష్ పాల్గొన్నారు.




జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించిన చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జీ థశరథ రామయ్య, జడ్జీలు యు.ఉపాధ్యాయ్య విజయ్‌కుమార్, సాంబశివలు

## మహిళ గొలుసుచోరీ కేసులో ఇద్దరు నిందితుల రిమాండ్

**-యూట్యూబ్‌లో దొంగతనాలు చూసి చేశారు**

**-నిందితుల్లో బిటెక్ విద్యార్థి, మరొకరు కూలీ..బాల్యమిత్రులు**



ఘట్‌కేసర్, సెప్టెంబర్14, ప్రభాతవార్త: మహిళ మెడలోంచి బంగారు గొలుసును అపహరించుకుపోయిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి, డిఐ జె.శ్రీనివాస్‌లు తెలిపారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం చైన్‌స్నాకింగ్ కేసు నిందితుల వివరాలను వారు తెలియజేశారు. ఇద్దరు నిందితులు కూడా చిన్ననాటి స్నేహితులు కాగా ఒకరు బిటెక్ విద్యార్థి, మరొకరు కూలీపని చేస్తున్నారని తెలిపారు. చెడువ్యసనాలకు అలవాటుపడి యూట్యూబ్‌లో దొంగతనాలను ఏలా చేయాలో చూసి చైన్‌స్నాకింగ్‌కు పాల్పడ్డారని తెలిపారు. ఈనెల 9వ తేదీన ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌కు చెందిన అర్థ కాంతమ్మ వ్యవసాయక్షేత్రంలో పనిచేస్తుండగా ఇద్దరు దుండగులు వచ్చి ఆమె మెడలోని 4 తులాల బంగారు పుస్తెలతాడు అపహరించుకుపోయారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన ఘట్‌కేసర్ పోలీసులు ఘటన జరిగిన 48 గంటల్లోనే దొంగలను పట్టుకున్నారు. మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, డిఐ శ్రీనివాస్ క్రైమ్ బృందాలుగా ఏర్పడి విస్తృతంగా తనిఖీలు జరుపగా ఈనెల 12న ఘణాపూర్ సమీపంలో మళ్లి చైన్‌స్నాకింగ్ చేయడానికి వచ్చిన దొంగలను ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డుపై అదుపులోకి తీసుకొని విచారించగా అంకుశాపూర్‌లో చోరీ చేసినట్లు నిర్ధారించారు. నిందితుల్లో ఒకరు జనగామ జిల్లా లింగాల ఘణపురంకు చెందిన కేవిడి గణేశ్ (22) అన్నోజీగూడలో ఉంటూ దివ్యానగర్‌లోని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ 4వ సంవత్సరం చదువుతూ పార్ట్‌టైంలో రాపిడో వాహనం నడుపుతున్నాడు. జనగామ జిల్లా లింగాల ఘణపురం మండలం నేరుట్ల గ్రామానికి చెందిన రాగుల లక్ష్మణ్ (22) కూలీ పని చేస్తుండేవాడు. వీరిద్దరూ కూడా చిన్నప్పటికి నుంచి స్నేహితులు కాగా లోన్‌ఆప్‌లకు బెట్టింగులకు, చెడువ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించేందుకు దొంగతనాలను ఎంచుకున్నారు. చైన్‌స్నాకింగ్ ఎలా చేయాలో యూట్యూబ్‌లో విడియోలు చూసి చోరీకి పాల్పడుతూ అంకుశాపూర్ సమీపంలో కాంతమ్మ మెడలోంచి పుస్తెలతాడును లాకెళ్లారు. చోరీ చేసిన బంగారు పుస్తెలతాడును జనగామలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో తనఖా పెట్టి రెండు లక్షల 25 రుపాయలను తీసుకున్నారు. ఇద్దరు డబ్బులు పంచుకోగా నిందితుడు గణేశ్ ఐఫోన్ కొనుగోలు చేసుకున్నాడు. దొంగతనానికి వినియోగించిన బైక్, ఐఫోన్, ముత్తూట్ కార్పొరేషన్ రిసిప్ట్‌లను స్వాధీనం చేసుకొని ఇద్దరిని కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ, డిఐలు తెలియజేశారు.

## బస్టాండ్‌ను గుర్తు తెలియని దుండగులు, కూల్చివేత

### రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



కోట్‌పల్లి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ తాండ బస్టాండ్ శనివారం నాడు రాత్రి రెండు గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు బస్టాండ్‌ను కూల్చివేయడంతో ఆదివారం నాడు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్, మాజీ సర్పంచల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్ అధ్వర్యంలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి రెండు గంటలపైగా నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మరియు తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ సొంత జిల్లాలో ఇలాంటివి జరగడం సిగ్గుచెటున్నారు. గిరిజనులు ప్రభుత్వానికి అంటే చిన్న చూపు అని ఇదే నిదర్శనం అన్నారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన కుడా ఒక అధికారి కుడా ఇప్పటి వరకు వచ్చి సందర్శించలేరన్నారు. దానికి కారకులైన గుర్తు తెలియని దుండగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు యూత్ మండల అధ్యక్షులు కొండల్‌రెడ్డి, ఎస్టీల సంఘం అధ్యక్షులు బాబునాయక్, మాజీ సర్పంచు రాంప్రసాద్, సంతు, ప్రేమ్, పాల్గొన్నారు,

## స్కేటింగ్‌తోనే ఏకాగ్రత పెరుగుతుంది

**- రంగారెడ్డి - హైదరాబాద్ జిల్లాల స్కేటింగ్ పోటీలు ప్రారంభం.**

**నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



మహేశ్వరం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : చిన్నారుల శరీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం పెరిగేందుకు ఆటలు పాటలు ఎంతో ముఖ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కేఎల్‌ఆర్ వెంచర్‌లో ప్రారంభమైన రంగారెడ్డి జిల్లా స్కేటింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... చదువుతో పాటు ధృడమైన శరీర ఆరోగ్యం విద్యార్థులకు ఎంతో ముఖ్యమన్నారు. ఆటలతో ఏకాగ్రత, పోటీతత్వం, లక్ష్యంపై గురి, చదువుపై శ్రద్ధ పెరుగుతుందన్నారు. హైదరాబాద్- రంగారెడ్డి జిల్లాల చిన్నారులకు స్కేటింగ్ పోటీలను సంయుక్తంగా నిర్వహించారు. ఏజ్6-అండర్ 18 విద్యార్థులు 500మందివరకుపోటీల్లో పాల్గొన్నారు . ఉత్సాహ భరిత వాతావరణంలో సాగిన స్కేటింగ్ పోటీల్లో తల్లిదండ్రులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



కాకగూడలో అన్నదానం చేస్తున్న రమేశ్ తదితరులు

## అన్నదానం గొప్పది

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చొల్లేటి రమేశ్ తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ 5వ వార్డులోని హన్‌మాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చొల్లేటి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్య స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు రాజేశ్వర శర్మ, వేద పండితులు హేమంత్ శర్మ, ట్రస్ట్ బోర్డు మెంబర్ నర్సింగ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.



యువకులతో మాట్లాడుతున్న ఏసిపి కృష్ణయ్య, ఇన్స్పెక్టర్ మక్బుల్‌జానీ

## శాంతి భద్రతలలో భాగస్వాములు కావాలి

### ఎల్బీనగర్ జోన్ ఎసిపి కృష్ణయ్యగౌడ్

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** శాంతి భద్రతల విషయంలో యువకులు భాగస్వాములు కావాలని అప్పుడే సమాజంలో నేరాలను అరికట్టవచ్చని ఎల్బీనగర్ జోన్ ఎసిపి కృష్ణయ్యగౌడ్ పేర్కొన్నారు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాచకొండ కమీషనర్ ఆదేశాల మేరకు ఎల్బినగర్ ఏసిపి కృష్ణయ్య గౌడ్ ఆధ్వర్యంలో బండ్లగూడ ఎక్స్ రోడ్‌లో నాగోల్ పోలీసులు విసబుల్ పోలీసింగ్‌ను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు, సైబర్ క్రైమ్, సీసీటీవీల వల్ల కలిగే ఉపయోగాలు, డ్రగ్స్, మహిళలు, వృద్ధులు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలు, నేరాలు, సమాజం పట్ల పౌరుల భాధ్యతల గురించి ఏసీపీ కృష్ణయ్య వివరించారు. ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్ అని, సమా జంలో నేరల నియంత్రణ పట్ల భాధ్యతగా వ్యవహరించాలని యువతకు సూచించారు. ఇటీవల గణేష్ నిమజ్జనం కార్యక్రమం ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాఫీగా జరగడానికి సహకరించిన ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మక్బుల్‌జానీ, ఎస్సైలు రమేష్, ధశరథ, శివనాగ ప్రసాద్, కాన్స్టేబుల్స్ పాల్గొన్నారు.

## కుమారుడిపై తండ్రి కత్తితో దాడి

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** కుమారుడిపై కన్నతండ్రి కత్తితో దాడి చేసిన సంఘటన ఫిల్మ్‌నగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. ఫిల్మ్‌నగరన పోలీసుల కథనం ప్రకారం.. ఫిల్మ్‌నగర్ దీన్‌దయాల్‌నగర్‌లో నివసిస్తున్న నరసింహ తన భార్యపై దాడి చేశాడు. గచ్చిబౌళిలో ఇంటర్వ్యూకు వెళ్లిన వారి కుమారుడు అల్లం సురేష్(19) తన బంధువుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకొని వెంటనే ఇంటికి వచ్చాడు. అప్పటికే గాయాలతో తల్లి ఏడుస్తుండటాన్ని గమనించిన అతను ఇంట్లో తలుపు పెట్టుకొని ఉన్న తండ్రిని బయటకు రావాలంటూ సూచించాడు. కోపంతో ఊగిపోతున్న నరసింహ తన వెనుక దాచుకున్న కూర గాయల కత్తితో కుమారుడిపై దాడికి పాల్పడ్డాడు. దీంతో సురేష్ గొంతుపై కత్తి గాయం కావడంతో రక్తస్రావమైంది. స్థానికులు వెంటనే సురేష్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించారు. సురేష్ ఫిర్యాదు మేరకు ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మధుర గాయకుడు బాలకామేశ్వరరావుకు సత్కారం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** అశోక్ నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 62వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, హైదరాబాద్ ఐ హాస్పిటల్ వైద్యులు శ్రీ డాక్టర్.వెంకటాచలం, ఎస్‌బిఐ అశోక్ నగర్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సంతాజీ కందుగుల పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సంగీత విభావరిలో అలనాటి మధుర గానాలతో అతిథులను అలరించారు. అసోసియేషన్ సభ్యులు ముఖ్య అతిథులను సన్మానించారు. అశోక్ నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులు వై ఆర్ రెడ్డి,కార్యదర్శి పండిట్ డాక్టర్ అంజి బాబు, జాయింట్ సెక్రటరీ గోళ్ళమూడి పద్మావతి, కోశాధికారి శివన్నా యుడు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 18న సుబ్బరామిరెడ్డి జన్మదిన వేడుకలు

**రవీంద్రభారతి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** ప్రముఖ రాజకీయవేత్త, ఆధ్యాత్మికవేత్త, కళా బంధ డా. తిక్కవరపు సుబ్బరామిరెడ్డి (టిఎస్ ఆర్) జన్మదిన వేడుకలు కన్నులపండువగా నిర్వహించనున్నారు. ఈమేరకు 18 గురువారం సాయంత్రం 5గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో టిఎస్ఆర్ ఆధ్యాత్మిక కళాపరిషత్ కార్యనిర్వహణ కార్యదర్శి డా. ఎం.కె.రాము ఒక ప్రకటనలో తెలిపారు. సంగీతరంగ ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి వాసురావు, సాహిత్యరంగం నుండి ఆచార్య కొసిరెడ్డి వెంకటరెడ్డి, రంగస్థలం నుండి గుమ్మడి గోపాలకృష్ణను సత్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కిమ్స్ వద్ద వృద్ధుడు అదృశ్యం

**బేగంపేట సెప్టెంబరు 14,ప్రభాతవార్త :** వైద్య పరిక్షల కోసం మినిస్టర్ రోడ్డులోని కిమ్స్ ఆస్పత్రికి వచ్చిన మియాపూర్‌కు చెందిన త్రిభువన్ నాథ్ (65)అదృశ్యమైన సంఘటన రాంగోపాల్‌పేట పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనపై రాంగోపాల్‌పేట పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. త్రిభువన్ నాథ్ 15సంవత్సరాల నుంచి సిర్రోసిస్ మరియూ దయాబెటిస్ చెకప్ పూర్తియిన తర్వాత మధ్యాహ్నం గం 2లకు ఆసుపత్రి ప్రధాన గేటు నుంచి బయటకు వచ్చాడని ఆ తరువాత ఆయన ఇంటికి రాలేదన్నారు. డ్రైవర్ ఎన్ని సార్లు ఆయనకు కాల్ చేసినా ఫోన్ తీయలేదన్నారు. ఆ తర్వాత గం 8ల సమయంలో అతని ఫోన్ స్విఛాఫ్ వచ్చిందన్నారు. ఆ తరువాత ఆయన ఆచూకి తెలియలేదని, తన తండ్రి ఆచూకి తెల్సుకోవాలంటూ త్రిభువన్ నాథ్ కుమారుడు సత్యప్రకాష్ పోలీసులకు ఫిర్యాదు చేసాడన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ నర్సింగరావు తెలియజేసారు.

## ఎండీఎంఏ, గంజాయి స్వాధీనం

### ఇద్దరి అరెస్ట్

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** :ఎక్సైజ్ విభాగం ఎస్టీఎఫ్-ఎ బృందం బంజారాహిల్స్‌లో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఎండీఎంఏ, గంజాయిని స్వాధీ నం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఎస్టీ ఎఫ్ బృందానికి అందిన విశ్వనీయ సమా చారం మేరకు బంజారాహిల్స్ రోడ్ నంబరు 12లో దాడి చేయగా మధురానగర్ ప్రాంతానికి చెందిన భరత్ తుక్రాల్(50), ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరం ప్రాంతానికి చెందిన కొరిపల్లి కృష్ణ(43)లు అను మానస్పద స్థితిలో పట్టుబడ్డారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద వివిధ రంగుల్లో ఉన్న 14.83 గ్రాముల ఎండీఎంఏ, 70 గ్రాముల గంజాయి పట్టుకోవడమేకాకుండా వారు వినియోగిస్తున్న కారును స్వాధీనం చేసుకున్నారు. కాగా వీరికి సరఫరా చేస్తున్న ఢిల్లీకి చెందిన మొహమ్మద్ షాజెబ్ పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ విభాగం అధికారులు తెలిపారు. భరత్ పాత నేరస్థుడని, 2020లోనూ ఎండీఎంఏ, కొకైన్, హష్ ఆయిల్ సహా భారీగా డ్రగ్స్‌తో పటుబడ్డట్లు తెలిపారు. టాస్క్‌ఫోర్స్, అంబర్‌పేట పోలీస్‌స్టేషన్లలో అతనిపై కేసులు నమోదై ఉన్నాయన్నారు. గ్రైండర్ యాప్ ద్వారా పరిచయమైన గేలకు, విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా చేస్తూ అనేక మందిని స్వలింగ సంపర్క కార్యకలాపాల్లోకి దించినట్లు గుర్తించామన్నారు. పట్టుబడిన వీరిని అమీర్‌పేట ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.



మాట్లాడుతున్న ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి

## ఆర్‌టిసి విలీన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులకు సంబంధించిన 9 సంఘాలకు గుర్తింపును పునరుద్దరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యపట్ల ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీలోని కార్మిక సమస్యల పరిష్కారం, యూనియన్ల పునరుద్ధరణ గురించి కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదు అంశంపై యూనియన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్, రాష్ట్ర ముఖ్య సలహాదారు బోయపల్లి యాదయ్య, జిపిఆర్ రెడ్డి, ఎంహెచ్.అలీ, సుశీల్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి ల్యాబ్‌ట్యాబ్‌ను బహుకరిస్తున్న లోకిని రాజు, శ్రీరాం సదానందం తదితరులు

## హామీలను అమలు చేయాలి

**సైఫాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎరుకల సామాజిక వర్గానికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం, ఉద్యోగుల సంక్షేమ సంఘం డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఈ సంఘాల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు మాట్లాడుతూ రాజ్యాంగ ఏర్పడిన నాటి నుంచి ఆదివాసీ ఎరుకల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్‌లు పది శాతం అమలు చేయాలని, తమ జాతీ అభివృద్ధికి ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వం చేపట్టిన ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి 5.5 కోట్లు బడ్జెట్ కేటాయించి పూర్తి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి ఆదివాసీ ఎరుకల జాతిని గుర్తించి రాజకీయాల్లో అవకాశం కల్పించాలన్నారు. సమావేశంలో ఉద్యోగుల సంఘం సోని అనే విద్యార్థికి ల్యాబ్‌ట్యాబ్ బహుకరించగా, మరొక విద్యార్థి సౌమ్యకు 30 వేల రూపాయల ఆర్థిక సహం అందించింది. ఈ సమావేశంలో ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీరాం సదానందం, ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్, నాయకులు కోనేటి నర్సింహ వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల చేయూతకు రూ.20 లక్షల వితరణ

### గాంధీ మెడికల్ కాలేజ్ పూర్వవిద్యార్థుల ఆదర్శం

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** గాంధీ మెడికల్ కాలేజ్ 71వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కళాశాల ఆలుమ్ని అసోసియేషన్ హాలులో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆలుమ్ని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ డి.రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాలోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ చైర్మన్ డాక్టర్ పీవీ.నంద కుమార్ రెడ్డి, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ కె.మహేష్, జీఎస్‌టీ అడిషనల్ కమిషనర్ డాక్టర్ దొంతి గాంధీ, కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే ఇందిరా, గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణిలు అతిథులుగా హాజరయ్యారు. గాంధీ ఆలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.ఆర్ లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ. వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య విద్యా అధ్యాపకులుగా పని చేసిన రిటైర్డ్ ప్రొఫెసర్‌లు డాక్టర్ సుధా రమణి, డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ అశోక్ కుమార్‌లను సన్మానించారు. గాంధీ మెడికల్ కాలేజ్ వివిధ విభాగాలలో యూజీ, పీజీ, సూపర్ స్పెషాలిటీలలో ప్రతిభ కనబరచి మెరిట్ సాధించిన 64 మంది వైద్య విద్యార్థులకు బంగారు పతకాలను అందించి, ప్రశంసా పత్రాలను అందించారు. పేద వైద్య విద్యార్థులకు స్కాలర్ షిప్ లను ఇవ్వడానికి కొందరు పూర్వ విద్యార్థులు తమ వంతుగా 20 లక్షల రూపాయల విరాళాలను సభా వేదికపై అలుమ్ని అసోసియేషన్ అందించారు. గాంధీ సూపర్



వైద్య విద్యా అధ్యాపకులుగా పనిచేసిన రిటైర్డ్ ప్రొఫెసర్‌లు డాక్టర్ సుధా రమణి, డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ అశోక్ కుమార్‌లను సన్మానిస్తున్న దృశ్యం

అంటే డాక్టర్ ఎన్ వాణి మాట్లాడుతూ ఆస్పత్రిలో కొన్ని విభాగాల్లో వైద్య పరికరాలు అవసరం ఉన్నాయని చెప్పగానే అక్కడే ఉన్న పూర్వ విద్యార్థులు వాటిని తాము సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.



సమావేశంలో మాట్లాడుతున్న అజీజ్‌పాషా

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం: అజీజ్‌పాషా

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై భూపతి సురేష్ నిరంతరం పోరాటం చేసేవారని మాజీ రాజ్యసభ సభ్యుడు, సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ జయపురి కాలనీలో సిపిఐ నాయకుడు బొడ్డుపల్లి కృష్ణ అధ్యక్షతన భూపతి సురేష్ సంతాపసభ ఆది వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో పటిష్టమైన కార్యకర్తగా నిరంతరం అనేక సమస్యలపై పనిచేసేవారని గుర్తు చేశారు. సమస్యలపై ఆయన చేసిన సేవలు చిరస్మరణ నియమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోల్కొండ మైసయ్య, శ్యామల యాదగిరి, తూర్పాటి చిరంజీవి, రవీంద్రచారి, శేఖర్‌రెడ్డి, రామనారాయణ, ఎండి. బషీర్, సూరారం రాములు, గంగాధర్, పగిళ్ల శంకర్, సంపత్, బొడ్డుపల్లి చుక్కయ్య, రాజు మల్లయ్య, శ్యామల, అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.



కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

## త్వరలో ప్రహరీ గోడ తొలగిస్తాం

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** కాలనీ ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు త్వరలోనే ప్రహరీగోడ తొలగిస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. నాగోల్ డివిజన్ శ్రీవిజయదుర్గ ఎంక్లేవ్ గేటెడ్ కమ్యూనిటీ వారు ప్రహరీగోడ నిర్మించడం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని 10 కాలనీలకు చెందిన ప్రతినిధులు ఆదివారం ఎమ్మెల్యేను కలిసి ప్రహరీ గోడను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఆ ప్రాంతంలో ట్రంక్ లైన్ నిర్మాణం పనులు త్వరలో జరగనున్నాయని అందులో భాగంగా ఆ ప్రహరీ గోడను కూడా తాము తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనంతుల రాజారెడ్డి, తూర్పాటి చిరంజీవి, కాటేపాక రవి, కాలనీవాసులు అరవింద్‌రెడ్డి, అంకరాజు, వెంకట్, చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## నందకుమార్ యాదవ్‌కు దత్తాత్రేయ పరామర్శ

**గచ్చిబౌలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త;** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ నందకుమాకుమార్ యాదవ్ సతీమణి అనురాధ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కేంద్ర మాజీ మంత్రి, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆదివారం శేరిలింగంపల్లి గ్రామం రేయిన్ ట్రీ అబాడ్‌లోని నందకుమార్ యాదవ్ ఇంటికి వచ్చి వారిని పరామర్శించారు. అనురాధ త్వరగా కోలువాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతిభూషణ్ రెడ్డి, విజయలక్ష్మి ్మ, రమణీయమ్మ, రాధమూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య..

**జీడిమెట్ల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్టానికి చెందిన లూనా మేది (45) గత 12 సంవత్సరాల కింద బ్రతుకు దెవురు కోసం ఒడిస్సా రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు వచ్చి, సూరారం పరిధిలోని హాట్‌సన్ మిల్క్ కంపెనీలో లేబర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనిపో పాటు మరో 20మంది వర్క్ చేస్తున్నారు. కంపెనీ ఇతనికి ఆ 20 మంది జీవితాలు కూడా ఇతనికి ఇవ్వడం జరుగుతుంది. ఇతను తిరిగి ఆ డబ్బులు లేబర్‌కి ఇవ్వడం జరుగుతుంది. కానీ తన ఆర్థిక ఇబ్బందుల వలన గత మూడు నెలల నుండి కంపెనీ ఇచ్చినటువంటి డబ్బులను తన సొంత అవసరాలకు వాడుకోవడం వలన తన కింద ఉన్న లేబర్‌కి సరైన సమయంలో వారికి జీతాలు ఇవ్వలేకపోయాడు. కానీ అతను ఆర్థిక ఇబ్బందుల వలన వారి దగ్గర వాడుకున్నటువంటి డబ్బులు తిరిగి ఇవ్వడం కుదరక మనస్థాపానికి గురై కంపెనీకి చెందినటువంటి లేబర్ అడ్డాలో ఉంటున్న రూములో శనివారం ఉదయం 06:30 గం.లకు ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## దేశాభివృద్ధికి కార్మికులే పట్టుకొమ్మలు

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**జీడిమెట్ల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ఎంటీఏఆర్ ఎంప్లాయిస్ యూని యన్‌కు తమ మద్దతు ఎప్పుడూ ఉం టుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 125 గాజులరామారం డివిజన్ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ఎంటీఏఆర్ ఎంప్లాయిస్ గెట్ టు గెదర్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కార్మికులే పట్టుకొమ్మలని, కార్మిక సంక్షేమానికి, అభివృద్ధికి తన మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని యూనియన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి.శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. నారాయణ, ప్రధాన కార్యదర్శి మాయ రాజయ్య, లీగల్ అడ్వైజర్ పందెం దామోదర్



ఎంటీఏఆర్ ఎంప్లాయిస్ గెట్ టు గెదర్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద

రెడ్డి, సలహాదారులు బుచ్చిరెడ్డి, ఎల్లారెడ్డి, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ సత్య నారాయణ, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, సమ్మయ్య, వెంకటేశ్వర రెడ్డి, టి.రాముడు, సంయుక్త కార్య దర్శిలు శ్రీనివాసరావు, సిద్ధిరాములు, తిరుపతి నాయుడు, మణికుమార్, శ్రీధర్, కార్య నిర్వాహక కార్యదర్శి మధుసూదన్ రావు, అనంతరావు, కీర్తి శ్రీనివాస్, స్కైలబ్, నరసింహారెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి, ఇతర నా యకు, యూనియన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, చిన్నా చౌదరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఉచితంగా మంచి వైద్యం పద్మారావుగౌడ్

**సికింద్రాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** నిరుపేదలకు ఉచితంగా మంచి వైద్యాన్ని అందించేందుకు తాము నిరంతరం శ్రమిస్తున్నామని సికిం ద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూ టీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. బౌద్ధానగర్ ఎస్.ఆర్.వీ. మల్టీ స్పెషాలిటి క్లినిక్‌లో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ శిబిరాన్ని పద్మారావు గౌడ్ ప్రారంభించి, ఉచితంగా మందులను రోగులకు అందించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ వైద్య సేవలను అందించే వ్యక్తులు, సంస్థలను ప్రోత్స హిస్తామని తెలిపారు. ఎస్.ఆర్.వీ. మల్టీ స్పెషాలిటి క్లినిక్ తో పాటు విబ్సున్ ఫార్మా, సుంకు ట్రస్ట్ వంటి వివిధ సంస్థల ద్వారా వివిధ సేవ కార్యక్రమాలు



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సుంకు రామచందర్ తెలిపారు. ఖరీదైన వైద్య పరీక్షలతో పాటు రోగులకు ఖరీదైన మందులు కూడా పూర్తిగా ఉచితంగా ఈ శిబిరంలో అందించేలా ఏర్పాట్లు జరిపామని తెలిపారు. కార్పొరేటర్ కంది శైలజ, నాయకులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల సాధన కోసం ఉద్యమ బాట

- 28న భద్రాచలంలో భారీ బహిరంగ సభ
- డిసెంబర్ 9న హైదరాబాద్‌లో
- అనంతరం ఢిల్లీలోనూ సభలు
- మాజీ ఎంపీ సోయం వెల్లడి

**తార్నాక, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** ఆదివాసీల హక్కుల సాధన కోసం ఈనెల 28న ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మాజీ ఎంపి సోయం బాపూరావు తెలిపారు. ఆదివాసి 9 తెగల రాష్ట్రస్థాయి మేదో మధనం కార్యక్రమాన్ని ఆదివాసీ 9 తెగల ఐక్య కార్యచరణ కమిటి ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని గెస్ట్ హౌస్‌లో ఆదివారం నిర్వహించారు. అనంతరం బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సోయం బాపూరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ హైదరాబాద్‌లో డిసెంబర్ 9న, తరువాత ఢిల్లీలో సైతం భారీ ఎత్తున బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ సభలకు ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా 9 ఆదివాసీ తెగలకు చెందిన మేధావులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, ప్రజా సంఘాలైన తుడుం దెబ్బ, సంక్షేమ పరిషత్ ఆదివాసీ సేన, విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఏఎస్‌యూ, మహిళా చైతన్య శక్తి, ఆదార్ సొసైటీ నాయకులతోల పాటు పలువురు పాల్గొన్నారు. జాతి ప్రయోజనాలు, అస్థిత్వం, రానున్న రోజుల్లో



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపి సోయం బాపూరావు

నిర్వహించబోయే ఉద్యమ కార్యచరణ, రాష్ట్ర స్థాయి ఐక్య కార్యచరణ సమితి ఏర్పాటు పై చర్చించారు. ఈ సందర్భంగా ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త చంచు రామకృష్ణ మాట్లాడుతూ చట్టబద్ధతలేని అంశాన్ని భారత రాజ్యాంగం ఆర్టికల్ 342(2) ప్రకారం లంబాడి, బంజారా, సుగాలీలను ఎస్టీ జాబితాల్లో కలపలేదన్నారు. అందుకు సంబంధించి పూర్తి ఆధారాలు గెజిట్ నోటిఫికేషన్లు ఆనాడు వేసిన కమిషన్ల నివేదికల గురించి వివరించారు. అనంతరం ఆదార్ సొసైటీ రాష్ట్ర నాయకులు గొంది వెంకటరమణ, మెట్ల పాపయ్య, సీతారాములు, భాస్కరరావు, తెల్లం వెంకటేశ్వర్లు, గెడాల జనార్ధన్, పోడియం, బాలరాజు, మడకం శ్రీనివాస్, తుడుం దెబ్బ నాయకులు మైపతి అరుణ్‌కుమార్, కొటెం వెంకటేశ్వర్లు ముక్త రాజు, కల్తి సత్యనారాయణ, రామస్వామి, జారె కృష్ణ, ఆదివాసీ సేన నాయకులు కోషా దైలత్ రావు భట్లు వెంకటేశ్వర్లు సుమ్మడి సుధీర్, అజయ్, పాపారావుతో పాటు, వెంకటేశ్వర్లుతో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధునిక శస్త్ర చికిత్స విధానాలపై సదస్సు

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** శస్త్రచికిత్సలో ఖచ్చితత్వం, ఆధునికతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అపోలో ఆసుపత్రి సీనియర్ ఆర్థో జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, ఆర్థోప్లాస్టీ ఆర్థోస్కోపి సమ్మిట్ కార్యనిర్వాహక ఛైర్మన్ డాక్టర్ ఎస్. సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్, అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని అపోలో ఇనిస్టిట్యూట్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసర్చ్‌లో 9వ ఆర్థోప్లాస్టీ, ఆర్థోస్కోపి సమ్మిట్-2025 సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ ఆర్థోపెడిక్ సర్జన్లకు సరైన శస్త్రచికిత్స నైపుణ్యాలు మెరుగుపర్చడంలో భాగంగా నాలెడ్జ్, ప్రాక్టికల్ నైపుణ్యాలు పెంచేందుకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. మెకాలు, హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్ర చికిత్స అవసరం లేకుండానే జాయింట్ సమస్యలకు చికిత్స చేయడానికి వినూత్న విధానాలపై దృష్టి సారించమన్నారు. నూతన సాంకేతికలపై నిపుణుల ఆధ్వర్యంలో చర్చలు జరిగాయన్నారు. శస్త్రచికిత్స అవసరం లేని రోగులకు ఉపశమనం కలిగించే మార్గాలపై చర్చించారు. కార్యక్రమంలో భాగంగా 42 రిలీవ్ ఆర్థోపెడిక్ ప్రక్రియలను ఇక్కడ చూపించారు. దాదాపు 200ల మందికిపైగా వైద్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న డాక్టర్ సోమశేఖర్‌రెడ్డి ఇతర వైద్యులు



వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఆదివారం బన్సీలాల్ పేట డివిజన్‌లోని మేకల మండిలో గల ప్రభుత్వ పాఠశాలలో బద్రి విశాల్ పన్నాలాల్ పిట్టి, అగర్వాల్ సేవాదల్ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యం ఎంతో ఖరీదైనదిగా మారిందని అన్నారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలలో వివిధ రకాల విభాగాలలో నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వడంతో పాటు తగు సూచనలు ఇస్తారని పేర్కొన్నారు. ఎంతో ఖరీదైన వైద్య పరీక్షలు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటరులు పాల్గొన్నారు.



వంశీరాజు దంపతులను సత్కరిస్తున్న పుష్పగిరి పీఠం విద్యాశంకర భారతీస్వామి

## రామరాజు చిరకాలం సాంస్కృతిక సేవ చేయాలి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ఎవరి వయస్సు నైనా వారు వృత్తిని తపస్సుగా భావించి చేస్తున్న కాలం మాత్రమే అని పుష్పగిరి పీఠం విద్యా శంకర భారతీ స్వామి చెప్పారు. వంశీ రామరాజు సాహిత్య కళా పోషణనను తపస్సుగా చేస్తున్న ఏభై మూడేళ్ల కాలమే ఆయన వయస్సు అని, ఇలా మరో ఏభై ఏళ్ల పాటు సాంస్కృతిక సేవ చేయాలని స్వామి ఆశీస్సులు అందించారు. శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు 75వ జన్మ దినోత్సవం ఘనంగా జరిగింది .. ముఖ్య అతిథిగా విద్యా శంకర భారతీ స్వామి పాల్గొని విదేశాలలో తెలుగు సంస్కృతి భాష వ్యాప్తికి కృషి చేస్తున్న వంగూరి చిట్టెన్ రాజ్ (అమెరికా) వామ రాజు సత్య మూర్తి(సింగపూర్) బూరుగు పల్లి వ్యాస కృష్ణ (ఉగాండా) లను సత్కరించి మాట్లాడారు. వేదికపై బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. స్వామి వంశీ రామరాజు దంపతుల్ని సత్కరించిన అనంతరం పలు సాంస్కృతిక సంస్థలు ప్రతినిధులు అభిమానుల గాయనీ గాయకులు. సత్కరించారు.

## రాజీవ్ గృహకల్పకు మంజీరా నీటి వసతి

**అల్వాల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** కౌకూర్ రాజీవ్ గృహకల్ప వాసులకు అతి త్వరలోనే మంచి నీటి సమస్య తీరనున్నదని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. ఆదివారం గృహకల్ప సముదాయం వద్ద 13లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న మంచి నీటి సరఫరా పైపు లైను నిర్మాణ పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. దశాబ్దాలు కాలంగా అపరిష్కృతంగా మంచి నీటి సమస్య మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి చొరవతో తీరనున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సురేందర్ రెడ్డి, మల్లిఖార్జున్, శ్రీశైలం యాదవ్, రాజేందర్ రెడ్డి, సర్వేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా పక్వాడ్ సన్నహక సమావేశం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** అడిక్‌మెట్ డివిజన్ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం సేవా పక్వాడ్ సన్నహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి కార్యదర్శి బొల్లంపల్లి రాంరెడ్డి హాజరై ప్రసంగించారు. సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు బిజెపి పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ నేతలు, కార్యకర్తలు, బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.



## గురువులను సత్కరించుకోవడం సంప్రదాయం

-గురువులను సత్కరిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు, చిత్రంలో ఎమ్మెల్యే సామ్యూల్, ఎమ్మెల్సీ దయానంద్, నిర్వాహకుడు కాపర్తి ప్రకాశ్

**చిక్కడపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** గురువులను సత్కరించుకోవడం మంచి సంప్రదాయమని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో శిల్పా ఆర్ట్ క్రియేషన్స్, శిల్పా కల్చరల్ వెల్ఫేర్ ట్రస్ట్, కాపర్తి క్యాన్సర్ ఫౌండేషన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా 'జాతీయ శిల్పా ఐకాన్ అవార్డు'ల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కాపర్తి ప్రకాశ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 69 మంది ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథులుగా తుంగతుర్తి ఎమ్మెల్యే ఎం.సామ్యూల్, శాసనమండలి సభ్యుడు బొగ్గారపు దయానంద్, యోగా గురు అల్లాడి పరమేశ్, నిర్వాహక సంస్థ ప్రధాన కార్యదర్శి బి.గంగాధర్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్.పద్మప్రియ, కె.రాములు, కె.కృష్ణ, పారిజాత, సౌమ్యాశ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 17న జాతీయ జెండాను ఎగరవేయాలి : కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** తెలంగాణ,హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీన వాడ వాడల్లో, ప్రతి పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగరవేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు మజ్లీస్ పార్టీలకు బయపడి తెలంగాణ విమోచన దినోత్సవేడుకలు జరపడం లేదన్నారు.

## తాగునీరు వృధా..పట్టించుకోని అధికారులు



జంగరాయిలో వృధాగా పోతున్న తాగునీరు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తాగు నీటి కోసం ప్రజలు గ్రామాల్లో ఇబ్బందులు పడుతుంటే అధికారుల నిర్లక్ష్యం మూలంగా నీరు వృధాగా పోతుంటే పట్టించుకునే వారు కరువయ్యారు. మండల పరిధి జంగరాయిలో నల్లాలకు ఆన్,ఆఫ్‌లు బిగించకపోవడంతో త్రాగు నీరు వృధాగా పోతుంది. ఇప్పటికైన సంభందిత అధికారులు స్పందించి త్రాగు నీటి వృధాను అరికట్టాలని కోరుతున్నారు.

## బహుజనులకు రాజ్యాధికారం కోసం కృషి చేయాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** అగ్రవర్ణాలకు ఓట్లు వేసి అధికారం ఇస్తున్న వెనుకబడిన వర్గాలు తమకు రాజ్యాధికారం సిద్ధించేందుకు కృషి చేయాలని తెలంగాణ గంగపుత్రోత్సవ కమిటీ ప్రధానకార్యదర్శి పూస నర్సింహ్మ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం ప్రబుద్ధబారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 231వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. బెస్త నర్సింహ్మ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ అందించిన సేవలను కొనియాడారు. అనంతరం భారతరాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేశారు. తెలంగాణ ధీరవనిత చిట్యాల ఐలమ్మ వర్థంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, గుండ్ల అంజనేయులుగౌడ్, ఉట్కూరి అశోక్‌గౌడ్, కడప రవి, మీసాల రాజేశ్‌కుమార్, జగదీష్, గణేశగౌడ్, విష్ణు, భరత్, ప్రవీణ్, అఖిల్, శివకృష్ణ, యాకేష్, లలిత్ పాల్గొన్నారు.

## అక్రమంగా సెల్ టవర్ నిర్మాణం

### పోలీసులు వచ్చినా ఆగని పనులు..భయాందోళనలో కాలనీ వాసులు

**సంగారెడ్డిటౌన్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** అధికారుల అనుమతులు లేకుండా కాలనీ వాసులు అభ్యంతరాలు చెబుతన్నా అక్రమంగా పట్టణం లోని మాదవనగర్, చాకలి బస్తిలో ఇండుస్ టవర్ లిమిటెడ్ కంపెనీ సిబ్బంది సెల్ టవర్‌ను నిర్మిస్తున్న సంఘటన ఇది. కాలనీలో సెల్ టవర్ నిర్మిస్తుండటంతో కాలనీవాసులు అభ్యంతరం చెప్పడంతో తాము అధికా రుల ద్వారా అనుమతి పొందామని, సెల్ టవర్ ఏర్పాటును ఆపేది లేదని నిర్వాహకులు పేర్కొనడంతో కాలనీ వాసులు రక్షక్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రక్షక్ పోలీసులు వచ్చి పనులను నిలిపివేయాలని చెప్పి వెళ్లిపోగానే కంపెనీ వారు తిరిగి పనులు ప్రారంభించడంతో కాలనీ వాసులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభాతవార్త మున్సి పల్ కమిషనర్ దృష్టికి తీసుకుపోగా ఆన్‌లైన్‌లో సమాచారం అందించారని, తాము నిర్మాణానికి అనుమతులు ఇవ్వలేదని కమిషనర్ స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్

## నిరుద్యోగులపై హరీష్‌రావుది మొసలికన్నీరు

### డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్‌యాదవ్

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సిలో ఉద్యోగాలు అమ్ముకున్న ఘనత బిఆర్‌ఎస్ పార్టీకే దక్కుతుందని... నిరుద్యోగులపై మాజీ మంత్రి హరీష్‌రావుది మొసలికన్నీరేనని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్‌యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేటలో నిర్వహించిన జాబ్‌మేళాలో హరీష్‌రావు టిఎస్‌పిఎస్‌సిలో మంత్రులు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. హరీష్‌రావు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. హరీష్‌రావు అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఉరుకోమని...నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. హరీష్‌రావు చేసిన అవినీతిపై ప్రభుత్వం విచారణ చేపిస్తుందని త్వరలోనే ఆయన జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. నిరుద్యోగులకు సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఖచ్చితంగా ఉద్యోగ అవకశాలు కల్పించి తీరుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు రెడ్డి మహేందర్‌రెడ్డి, కల్లూరి నర్సింలు, కొరిమి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడిగా సుదర్శన్‌గౌడ్

### -నియామక పత్రం అందచేసిన ఆర్ కృష్ణయ్య



సుదర్శన్‌గౌడ్‌కు నియామక పత్రం అందచేస్తున్న ఆర్ కృష్ణయ్య

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** బిసి సంక్షేమ సంఘం కార్మిక విభాగం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా సుదర్శన్‌గౌడ్‌ను నియమిస్తూ జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నియమించి నిమామకప్రతంను అందచేశారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఆర్.కృష్ణయ్యకు,అందుకు సహకరించిన సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు ప్రభుగౌడ్, జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్‌లకు సుదర్శన్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం క్షేమం కొరకు తన వంతు కృషి చేస్తామన్నారు.

## 17 నుంచి బిజెపి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్

**కొల్చారం, సెప్టెంబరు 14(ప్రభాతవార్త):** ఈ నెల 17 నుంచి జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు బిజెపి మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు, వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తేదీన ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా 17 నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు 15 రోజులు సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు, అమ్మ పేరుతో మొక్కలు నాటడం, కుల వృత్తుల వారిని రిటైడర్ అధికారులను సన్మానించడం ప్రభుత్వ ఆసుపత్రిలో పాఠశాలల్లో పనుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు నిర్దేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, మండల అధ్యక్షుడు ఘనపూర్ హరీష్, మండల ప్రధాన కార్యదర్శులు చిట్కుల గిరి, పల్లె రవికాంత్, మండల ఉపాధ్యక్షుడు రవి గౌడ్, మండల కార్యదర్శి బాబా గౌడ్, బిజెపి మండల కోశాధికారి శివలాల, గిరిజన మోర్చ మండల అధ్యక్షుడు పూల్ సింగ్, మెదక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్, సేవా పక్షం మండల కన్వీనర్ హరీస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుని కలిసిన రమేష్

**చౌటకూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:**

జడ్పీటిసి ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఖదికాబాద్ రమేష్ ఆదివారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును తన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఖాదిరాబాద్ రమేష్ మాట్లాడుతూ అన్నదాతలను ఆదుకుంటున్న కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశాలు ఇవ్వడం బిఆర్‌ఎస్ మాజీ ముఖ్యమంత్రి, మంత్రులను అవమానించడమే అని, ఉద్దేశపూర్వకంగానే ఎంక్వయిరీ చేయిస్తోందని మండిపడ్డారు. రైతుల జీవితాలను మార్చిన కాళేశ్వరంపై అవినీతి మరకలు వేస్తూ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు కోసమే సిబిఐ విచారణ పెట్టిందని మండిపడ్డారు. బిఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు అండగా ఉన్నారని, ప్రజల కొరకు పోరాడే పార్టీ బిఆర్‌ఎస్ ఒక్కటే అని రమేష్ గుర్తు చేశారు.



హరీష్‌రావును కలిసిన రాష్ట్ర జడ్పీటీసి ఫోరం మాజీ అధ్యక్షులు రమేష్

## యూరియా పక్కదారిపడుతున్నా పట్టించుకోరా?

### కలెక్టర్ పర్యవేక్షణ ఏది...!?.. మంత్రి స్పందించరా ?.. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** ప్రభుత్వం ద్వారా రైతులకు నేరుగా చేరాల్సిన యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలుతుందని ఆరోపణలు వస్తున్నా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఎందుకు పర్యవేక్షించడం లేదని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్ ప్రశ్నించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గడిచిన రెండు నెలలుగా చిన్న, సన్నకారు రైతులు సాగు చేసుకుంటున్న పంటలకు యూరియా దొరకక పొద్దనక, మాపనక, అవసరమైతే రాత్రి సమయంలోనూ ఎక్కడికి యూరియా వస్తుందో తెలుసుకుని వెళ్లి చెప్పులు, భూములకు సంబంధించిన పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డుల జిరాక్సులు పట్టుకుని క్యూలో నిలబడి పడిగాపులు కాస్తుంటే వారికి ఒక్క బస్తాకూడా దొరకక ఇబ్బందులు పడుతుడుంటే దళారులకు, భూసాములకు వందలకు వందల బస్తాలు ఎక్కడి నుండి వస్తున్నాయో ఆ శాఖ అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ వ్యవహారం చూస్తుంటే యూరియా బ్లాక్ మార్కెట్‌కు వెళ్లేందుకు వారి శాఖలో పనిచేసే ఏఈవోల పాత్ర ఉండుంటుందని వారు టోకెన్లు జారీ చేయకుండా బస్తాలు ఎలా పక్కదారి పడుతున్నాయని ప్రశ్నించారు. అధికారులపై వస్తున్న ఆరోపణలు వందశాతం నిజమే అని ఆ శాఖలోని అధికారులే అనుకుంటున్నారని, ఈ విషయంలో సమగ్ర విచారణ చేపడితే తప్ప నిజం బయటకు వచ్చే అవకాశం లేదన్నారు. ఓ పక్క పంటల సాగు కోసం పెట్టిన పెట్టుబడి వస్తుందో లేదో అనే బాదలో రైతులు ఉంటే వారి అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న దళారులు రూ. 267 విక్రయించాల్సిన యూరియా బస్తాలను ఏఈవోలకు ముడుపులు చెల్లించి బ్లాక్‌మార్కెట్‌కు తరలిస్తూ 5 వందల నుండి 7వందల వరకు విక్రయిస్తూ వారిని నిలువు దోపిడి చేయడం సిగ్గు చేటన్నారు.

నియోజకవర్గంలో ఇంత అవినీతి జరుగుతున్నా మంత్రికి తెలియడంలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైన ఈ విషయంపై మంత్రి స్పందించి రైతులను దోపిడి చేయడంతో పాటు ప్రభుత్వ ప్రతిష్టను భంగం కలిగిస్తున్నా దళారులు వారికి కొమ్ము కాస్తున్న అధికారులు, ఫర్టిలైజర్ దుఖానాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## బిజెపిని సంస్థాగతంగా అభివృద్ధి చేస్తా

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణిత



దుర్గామాతను దర్శించుకున్న కరణం పరిణీత, సోమశేఖర్

**పాపన్నపేట, సెప్టెంబరు 14, ప్రభాతవార్త**

రాష్ట్రంలో అభివృద్ధే లక్ష్యంగాపనిచేస్తామని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణిత సోమశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన అనంతరం మొదటిసారిగా ఏడుపాయల వనదుర్గ భవాని మాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సొంత గ్రామమైన కొత్తపల్లికి వచ్చారు. ఆమె రాకను పురస్కరించుకొని భారీఎత్తున కార్యకర్తలు కొత్తపల్లి చేరుకొని ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా కరణం పరిణిత సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపిని సంస్తాగతంగా అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో జెడ్‌పిటిసి ఎంపీటీసీ ఎంపిపి సర్పంచ్ స్థానాల్లో అత్యధికంగా గెలుచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. బిజెపి ఎవరికీ భయపడదని ఆమె పేర్కొన్నారు. పహల్గాం దాడికి పాల్పడినవారిని మోడీ అంతుచూసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతపై పెద్దఎత్తున సుంకాలు వేశారనీ, అయినా మోడీ ట్రంప్‌ను సైతం పట్టించుకోకుండా రష్యా వద్ద ఆయిల్ కొనుగోలు చేసినవిషయాన్ని ఆమె ప్రశంసించారు. ఏదిఏమైనా భారత్ ఎవరికి లొంగబోదని మోడీ ప్రపంచానికి చాటిచెప్పారని ఆమె పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో ఎదుటివారిని తిట్టగానే లీడర్లు అయినట్లు కొంతమంది విహరిస్తుంటారని, అలాకాకుండా సమాఆభివృద్ధే ధ్యేయంగా పనిచేసే లీడర్‌గా గుర్తింపు పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కరణం సోమశేఖర రావు, బైండ్ల సత్యనారాయణ, సంతోష్ చారి, బికొండ రాములు, కరణం సాయినాథ్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## చౌటకూరు మండలంలో కుక్కల బెడద

### -పట్టించుకోని అధికారులపై ప్రజల ఆగ్రహం

**చౌటకూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కుక్కల బెడద అధికమయింది. ఇంటి గడప దాటేందుకు ప్రజలు భయపడుతున్నారంటే కుక్కలు ఏ మేరకు తిరుగుతున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రాత్రి సమయాల్లో గుంపులు గుంపులుగా కుక్కలు బౌబౌమంటూ తిరుగుతుండటంతో చిన్నారులు, వృద్దులు, మహిళలు ఇండ్ల బయటకు వచ్చేందుకు, బయట నుంచి ఇండ్లలోకి వెళ్లేందు పడుతున్న అవస్థలు అన్నిఇన్నీకావు. కుక్కల బెడదను దూరం చేయా లని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకుండా పోతోందని ప్రజలు పరేషాన్ అవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి తమకు కాపాడాలని ప్రజలు వినతి చేస్తున్నారు.

## జలదిగ్బంధంలోనే దుర్గామాత

**పాపన్నపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయ ముందు నుండి మంజీరా నది పరవాళ్ళు తొక్కుతు 27రోజులు జలదిగ్బంధం నుండి విడి ఒక్క రోజే ప్రధాన ఆలయం తెరుచుకోగా మళ్ళీ ఎగువన కురిసిన వర్షాలతో సింగూరు ప్రాజెక్టు వరద ఉధృతి పెరగడంతో నీటిని కిందికి వదలడంతో మళ్లీ ఆలయం ముందు మంజీరా పరవళ్ళు తొక్కడంతో ఆలయం మూసి ఉంది. దీంతో అమ్మవారు ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు. శుక్ర, శనివారం పెద్ద ఎత్తున వర్షం సంభవించడంతో పాటు సింగూరు ప్రాజెక్టు నుంచి ఎగువకు నీటి నీ ఒక్క గేటు ఎత్తి నీరు వదలడంతో శనివారం ఆలయ అధికారులు ముందు జాగ్రత చర్యలు తీసుకొని ఆలయాన్ని మూసివేసి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురం లో ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎలాంటి అవాంఛనియ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



దుర్గమ్మ దర్శనం కోసం బారులు తీరిన జనం



మాట్లాడుతున్న టిప్‌టిఎఫ్ నాయకులు నరసింహారెడ్డి

## ప్రజా ఉద్యమాలతోనే శాస్త్రీయ విద్య సాధ్యం

### టిపిటిఎఫ్

**సంగారెడ్డి మున్సిపాలిటీ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ప్రజా ఉద్యమాలతోనే సమాజానికి శాస్త్రీయమైన, సమాన విద్యా వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని తెలంగాణ ప్రగతిశీల ఉపాధ్యాయుల సమాఖ్య (టీపీటీఎఫ్) పూర్వ అధ్యక్షులు ఎ.నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని ఉపాధ్యాయ భవన్‌లో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ అధ్యక్షతన జరిగిన టీపీటీఎఫ్ నాయకులు జి.గోవిందరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ, విద్యా సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సులో ఉపాధ్యాయ ఖాళీల భర్తీ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతంవంటి కీలక అంశాలపై చర్చించి, పలు తీర్మానాలను చేశారు. సమావేశంలో నర్సింహారెడ్డి, నాయకులు సి.హెచ్.రాములు, బి.కొండల్ రెడ్డి, వై.అశోక్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ యం. ప్రకాష్ రావు, జె.రాంచందర్, ముత్యాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్యయాదవ్, డి.శ్రీనివాస్, రాజయ్య, రాంచందర్, భీంవంశీ, వెంకట్రామ్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, రాజారెడ్డి, జీవన్ రావు, భవాని, నాగేశ్వర్, భాస్కర్, వెంకట్ రాథోడ్, భూమి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్‌పటేల్, బిచ్చయ్య, జనార్ధన్‌రెడ్డి, విజయభాస్కర్, ప్రశాంతి, బాబురావ్, విట్టల్, జిల్లా కార్యదర్శులు మహేశ్వర్‌రావు, రాంతీర్థ్ నర్సింలు, చంద్ర ప్రకాష్, బానోత్ రవీందర్, జగన్నాథం, నాగారం శ్రీనివాస్, గోవింద్‌రెడ్డి, వినయపాటిల్, జాకీర్‌హుస్సేన్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ హయాంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన సిద్దిపేట

### కాంగ్రెస్ పాలనలో అభివృద్ధికి ఒక్క రూపాయి రాలేదు.. ఒక్క పనీ జరగడం లేదు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నంత కాలం సిద్దిపేట అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని నేటి కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కరోనా సమయంలో ఆరోగ్యశాఖ మంత్రిగా ఎంతో మంది జర్నలిస్టులను కాపాడుకున్నామన్నారు. జర్నలిస్టులకు అన్ని సమయాల్లో అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. అయిల్‌ఫాం తోటలు అంటే తెలియని వారికి ఆ పంటను పరిచయం చేసి అత్యధికంగా దిగుబడి వచ్చేలా చేశామన్నారు. సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కళాశాలను సిఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు తరలించుకపోయారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం నిర్మించిన వెయ్యి పడకల ఆసుపత్రి పనులు అర్థాంతరంగా ఆపారన్నారు. చిన్నకోడూరు ఫోర్‌లైన్ రోడ్డుపనులు నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సిద్దిపేట అభివృద్ధికి ఒక్క రూపాయి రాలేదని...ఒక్క పని కూడా జరగడం లేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, పార్టీ నాయకులు రాధాకృష్ణశర్మ. కొండం సంపత్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, గుండు భూపేష్, జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు కలకుంట్ల రంగచారి, జర్నలిస్టులు ఆకుల పాండురంగం, అరుణ్, రఘు, నాయిని సంజీవరెడ్డి, తిప్పర్తి భాస్కరచారి, మజ్జు తదితరులు పాల్గొన్నారు.

# వైరల్..వైరల్



రోగులతో కిటకిటలాడుతున్న నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రి

**నగరంలో ఎక్కడ చూసినా జ్వరాలే**
**ఏ ఆస్పత్రి చూసినా రోగులతో కిటకిట**
**చాపకింద నీరులా పాకుతున్న వైరల్ జ్వరాలు**
**అధికమవుతున్న టైఫాయిడ్, డెంగీ, మలేరియా**
**పారిశుధ్య లోపం..దోమల స్వైర విహారం**
**జ్వరాలతో విలవిల.. ఓపీలు కిటకిట**

**హైదరాబాద్, సెప్టెంబరు14, ప్రభాతవార్త :** వైరల్ ఫీవర్..వైరల్ ఫీవర్..ఎవరిని పలకరించినా ఇదే మాట చెబుతున్నారు. తీవ్ర జ్వరం, ఒళ్లు నొప్పులు, తల నొప్పితో పాటు జలుబు వంటి లక్షణాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ ఆస్పత్రి చూసినా జ్వరాల బారిన పడిన రోగులతో కిటకిటలాడుతోంది. వైరల్ జ్వరా లతో పాటు టైఫాయిడ్, మలేరియా, చికున్‌గున్యా, డెంగీ వంటి జ్వరాలు కూడా ప్రబలుతున్నాయి. ఫీవర్ సర్వే చేస్తున్నామంటూ అధికారులు ఊదరగొడుతున్నా..క్షేత్రస్థాయిలో ఇలాంటి సర్వే చేస్తు న్న జాడే కనిపించట్లేదు. నామమాత్రంగా అక్కడో క్యాంప్. ఇక్కడో క్యాంపు పెట్టి మమ అనిపించేస్తున్నారు. ఇక, వైద్యాధికారులను గట్టిగా అడిగితే మాత్రం..ఈ సీజన్‌లో జ్వరాలు కామన్..అంటూ సమాధానం దాటేస్తున్నారు. గత రెండు నెలలుగా నగరంలో పరిస్థితి ఇలాగే ఉన్నా అధికార యంత్రాంగం నుంచి ఎలాంటి చర్యలు కనపించట్లేదు.

### దోమల బెడద పట్టదా..?

నగరవ్యాప్తంగా దోమల బెడద తీవ్రమైంది. బస్తీలు, కాలనీల్లో దోమలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకున్న నాథుడే కనిపించట్లేదు. దోమల వ్యాప్తి ద్వారా ప్రాణాంతకమైన డెంగీ, మలే రియా, చికున్‌గున్యా వంటి జ్వరాలు వస్తున్నాయి. ఎప్పుడో ఒక సారి ఇలా వచ్చి దోమల పొగ స్ప్రేచేసి వెళ్తున్నా..దోమలను పూర్తి స్థాయిలో నివారించే చర్యలేవి కనిపించట్లేదు. దీంతో అనేక మంది జ్వరాల బారినపడుతున్నారు.

### ఫీవర్‌కు పెరిగిన తాకిడి..

అపరిశుభ్ర వాతావరణం, కురుస్తున్న వర్షాల ప్రభావంతో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. టైఫాయిడ్, డెంగీ, వైరల్ ఫీవర్లతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. రక్త పరీక్షల్లో మాత్రం అధికంగా వైరల్ ఫీవర్ కేసులే తేలుతున్నాయి. ఓపీతో పాటు ఇన్‌పేషంట్లుగా చేరే వారి సంఖ్య కూడా ఇటీవల పెరిగింది. ఇక. నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి జ్వరాల బాధితులతో కిక్కిరిస్తోంది. అస్పత్రికి వస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రతి రోజు 800కు పైగా ఓపీ నమోదవుతోంది. రోజుకు 20 నుంచి 45 మంది వరకు ఇన్‌ఫేషంట్లుగా చేరుతు న్నారు. దీంతో మెడికల్ వార్డులు రోగులతో నిండిపోతున్నాయి. గతంలో 400 నుంచి 600 వరకు ఉన్న ఔట్‌పేషెంట్లు ఇప్పుడు 900కు చేరింది. అలాగే ఆయా ప్రాంతాల్లోని బస్తీలు, కాలనీల్లోని యూపీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాల్లో వైద్యం కోసం ఆశ్రయిస్తున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. ప్రైవేటు క్లినిక్‌లు, ఆస్పత్రులకు వెళ్లి అడ్మిషన్ పొందుతున్న వారు కూడా ఎక్కువే ఉన్నారు.

### పిల్లలపై ప్రభావం అధికమే..

వర్షాలు, వరదలు, కలుషిత వాతావరణ ప్రభావంతో వస్తున్న విష జ్వరాల బాధితుల్లో చిన్నారులే అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. బాధితుల్లో సుమారు 40 శాతం మంది పదేళ్లలోపు చిన్నారులే ఉన్నారని చెబుతున్నారు. ఉన్నట్టుండి శరీరం వేడెక్కడం, నీరసం, చలి, గొంతునొప్పి వంటి లక్షణాలతో ఇబ్బంది పడుతున్నారు. పిల్లల ఆసుపత్రి నిలోఫర్‌లో సాధారణంగా ఓపీలో 800-9200 మంది వస్తుంటారు. కానీ, ఇప్పుడు రోజుకు 1,000-1,200 మంది వస్తున్నారు.

అవసరమైన వైద్య సిబ్బంది ఉన్నారు. మలేరియా, డెంగీ, వైరల్ జ్వరాలు ఈ సీజన్‌లో అధికంగా దాడి చేస్తున్నాయి. నీరు, ఆహారం కలుషితమవడం, వరదల వల్ల ఈగల వ్యాప్తి పెరిగి టైఫాయిడ్, డయేరియా ప్రబలుతున్నాయి. హెపటైటిస్-ఏ,ఈ కూడా వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. ప్రాథమిక దశలో జ్వరానికి పారాసిటమాల్ మాత్ర వేసుకోవాలి. తీవ్రమైన నడుంనొప్పి, బీపీ పడిపోవడం, ఒంటిపై దద్దుర్లు వంటి లక్షణాలుంటే వెంటనే అర్హులైన వైద్యులను సంప్రదించి రోగ నిర్ధారణ చేసుకోవాలి. దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సొంత వైద్యం మాత్రం వద్దు. ఆస్పత్రిలో ప్రస్తుతం వైరల్ ఫీవర్‌తోపాటు డెంగి సుమారు ఎనిమిది కేసులు నమోదయ్యాయి. వారికి ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి వైద్య సేవలను అందిస్తున్నాం. కుక్కకాటు బాధితులు కూడా రోజు పదుల సంఖ్యలో వస్తున్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి.

**-డాక్టర్ రాజేంద్రప్రసాద్**
**సూపరింటెండెంట్, ఫీవర్ ఆస్పత్రి**

